పత్రికాప్రకటన కాకినాడ, జూలై 20, 2018.

ఈ నెల 21వ తేదీ నుండి 25 తేదీ వరకు ఆదరణ-2 పథకం ద్వారా బిసి వర్గాలకు చెందిన లబ్ధిదారుల ఎంపికకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.ఉదయలక్ష్మి తెలిపారు. శుక్రవారంనాడు విజయవాడ నుండి ఆదరణ - 2 పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై జాయింట్ కలక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ఆదరణ-2 పథకంలో లబ్ధిదారుల ఎంపిక పక్కాగా చేయాలన్నారు. పరికరాలు నిల్వ చేసే గొడాములు గ్రామసభల నిర్వహణ విధి విధానాలు గురించి ఆదేశాలను ఇస్తారన్నారు. వెనుబడిన వర్గాలు వారిలో చేతిపనులపై ఆధారపడిన వారికి ఆర్థిక సహాయం పొందడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దీనికి 5లక్షలు మంది దరఖాస్తు చేసారని మండల స్థాయిలో సెలక్షన్ కమిటీ ఈ నెల 21 తేదీ నుండి 25వతేదీ వరకు అర్హులను ఎంపిక చేయాలన్నారు. కులవృత్తులు చేసే వారికి కులధృవీకరణ పత్రం ఆధారంగా పరిశీలించాలన్నారు. చేతివృత్తులు చేసే వారికి నైపుణ్యం పెంచడానికి ఆర్థిక లబ్ధి చేకూర్చడానికి ఆదరణ-2 పథకంలో ప్రభుత్వం ప్రయోజనం కల్పిస్తుందన్నారు. పరికరాలు లబ్ధిదారులకు అందజేసే టప్పుడు బయోమెట్రిక్ తీసుకోవాలని ఇది వారిదా కాదా అని చూడాలన్నారు. మండలస్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ఆమె చెప్పారు. లబ్ధిదారులకు అందజేసే పరికరాల ధరలు ఆన్ లైన్ లో డిస్ప్లే చేస్తారన్నారు. దీనిపై విస్తృత ప్రచారం చేయాలని కరపత్రాలు పంపిణీ చేయాలని, సీడిలు ప్లే చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. మెప్మా ద్వారా మిషన్లకు ఋణం తీసుకున్న వారికి ఆదరణ-2 పథకం ద్వారా మిషన్లు ఇవ్వరన్నారు. ఆదరణ-2లో పరికరాల కొనుగోలుకు 10వేలు,20వేలు,30 వేలు ఋణాలుగా పొందవచ్చని 70శాతం సబ్సిడీ, 20 శాతం బ్యాంకు ఋణం, 10శాతం లబ్ధిదారుల వాటా ఋణం చెల్లించాలన్నారు. 40వేలురు.లు వరకు యూనిట్ల విలువగల పరికరాలు తీసుకోవాలంటే 13వేల రూ.లు డ్రాఫ్ట్ ద్వారా లబ్ధిదారులు గరిష్ట వాటాగా చెల్లించాలని ఆమె తెలిపారు. లబ్ధిదారులు ఎంపిక పూర్తి అయిన తరువాత వారుకొరుకునే పరికరాలు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు వయస్సు 18సం.రాలు నుండి 50 సం.రాలు గలవారు అర్హులని అని చెప్పారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కాకినాడ కలక్టరేటు నుండి జాయింట్ కలక్టరు ఎ.మల్లిఖార్జున పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో 40054 లబ్ధిదారులకు ఆధరణ-2 పథకంలో ఋణాలు అందించడం లక్ష్యం కాగా 53713 మంది బిసి లబ్ధిదారులు పరికరాలు కొనుగోలు చేసుకోవడానికి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. పట్టణ పరిధిలో లబ్ధిదారులను మున్సిపల్ కమీషనర్ల్ లు, మండల పరిధిలో ఎంపిడిఓలు ఎంపిక నిర్వహిస్తారన్నారు. మొబైల్ లాండ్రి ఏర్పాటు కొరకు టెండర్లు పిలువడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో వ్యవసాయ మార్కెంట్ కమీటీ, భారత ఆహార సంస్థ, కేంద్ర గిడ్డంగులను పరికరాలు ఉంచడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ ఇడి ఎం.జ్యోతి , కాకినాడ మున్సిపల్ కమీషనర్ కె.శివపార్వతి, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ పి.నారాయణమూర్తి, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)